నేటి దినపత్రిక
సూర్య
18వ
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామారాజు జిల్లా
శనివారం,22 మార్చి 2025


## 'ఉపాధి హామీ' పనులను
# ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలి

**- అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులను పురోగతిపై శుక్రవారం రాష్ట్ర రాజధాని అమరావతి సచివాలయంనుంచి రాష్ట్రఉప ముఖ్య మంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్..పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధిశాఖ ప్రధాన కార్యదర్శి శశిభూషణ్, డైరెక్టర్

- తరువాయి 2లో..

# ఆపరేషన్ గరుడ..




- ఐజి ఈగల్ టీమ్, విజిలెన్స్, పోలీస్,డ్రగ్స్ కంట్రోల్ టీం తనిఖీలు
- ఉమ్మడి గోదావరి జిల్లాల్లో పలు టీమ్‌లు దాడులు
- మత్తు పదార్థాల అక్రమ అమ్మకాలపై లోతుగా విచారణ, పలు ఏజెన్సీలపై కేసులు
- మెడికల్ షాపులు, ఏజెన్సీల యజమానుల్లో దడ

## మెడికల్ షాపులపై మెరుపు దాడులు



రాజమహేంద్రవరంలో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ ఎస్పీ స్నేహిత



డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా యధేచ్ఛగా అమ్మకాలు చేస్తున్న మత్తుమందు ఇంజక్షన్లు, సిరప్‌లు

మందుల మాఫియా ఆగడాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఆపరేషన్ గరుడ పేరుతో ఐజి ఈగల్ టీమ్ మెడికల్ మాఫియా గుండెల్లో దడ పుట్టిస్తోంది. శుక్రవారం ఏకకాలంలో ఉమ్మడి గోదావరి జిల్లాలలో అనేక బృందాలు తనిఖీలు చేపట్టాయి. రాజమహేంద్రవరంలో విజిలెన్స్ ఎస్పీ స్నేహిత మెరుపు దాడులు నిర్వహించారు. పలు మెడికల్ షాపుల నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్ముతున్న మెడికల్ షాపు నిర్వాహకులపై కేసులు నమోదుతోపాటు కాలంచెల్లిన మందులు విక్రయిస్తున్నట్లు, మత్తు కలిగించే ఇంజక్షన్లు విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. డ్రగ్స్‌కు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్నా 1912 టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు చేయవచ్చని అధికారులు సూచించారు. ఆపరేషన్ గరుడ అనేది ఎపిలోని వివిధ నేరాలను అరికట్టడానికి ఉద్దేశించిన ఒక కార్యక్రమం. ఇది ప్రధానంగా రెండు అంశాలపై దృష్టి పెడుతుంది. డ్రగ్స్ వాడకం, అమ్మకం పెరగడం వలన యువత చెడిపోతున్నారు. దీనిని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆపరేషన్ గరుడ పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం నేరం. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం-1940 ప్రకారం కొన్ని రకాల మందులను వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించడం చట్టవిరుద్ధం. అమ్మిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.మెరుపు దాడులతో మెడికల్ షాపుల, ఏజెన్సీల యజమానులు ఖంగు తిన్నారు.ఆపరేషన్ గరుడపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..



అమలాపురంలోని మెడికల్ షాప్‌లో తనిఖీలు చేస్తున్న ఆపరేషన్ గరుడ బృందం

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

# భూ పోరాటానికి కదలిన ఎర్రదండు

- వేలాదిమంది పేదలతో 72 ఎకరాలలో సిపిఐ భూ ఆక్రమణ పోరాటం
- ఈ భూమి కబ్జాపై పవన్ కళ్యాణ్ మాట్లాడాలి
- ఈ స్థలంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం ఆగదు : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ
- కబ్జాకు గురైన సాగు భూమిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ డిమాండ్





**యు.కొత్తపల్లి,మేజర్‌న్యూస్ :** పిఠాపురం నియోజక వర్గం యు.కొత్తపల్లి మండలం కొమరగిరి లేఔట్ 72 ఎకరాల భూమి ప్రభుత్వ భూమిని కొంతమంది కబ్జా చేస్తున్నారని ఇది ఇళ్ల స్థలాల కొరకు కొన్న భూమి కాబట్టి ఇళ్ల స్థలాలకే కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు శుక్రవారం ఉదయం సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేలాదిమంది గ్రామీణ పేదలకు సబ్జాకు గురవుతున్న 72 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని

- తరువాయి 2లో..

# మార్చి 22 నుంచి పామ్ పాంట్
## పనులకు శ్రీకారం..

- జిల్లాకి నిర్దేశించిన లక్ష్యం 1500 పామ్ పాంట్‌లు -జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేసేలా చర్యలు
- ఉపాధి హామీ పనుల విషయంలో నాణ్యత, నిబద్ధత కలిగి ఉండాలి -కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:**"పామ్ పాంట్" (వ్యవసాయ చెరువులు) లని పంట సంజీవిగా తీర్చి దిద్దాలని,మార్చి 29 నుంచిగుంతలులేని రహదారుల అభివృద్ధి పనులుపండుగా వాతావరణంలో వారోత్స వాల నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే. పవన్ కళ్యాణ్ సంకల్పం అనుసరించి జిల్లా స్థాయిలో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిప్రశాంతి తెలియచేశారు. శుక్రవారం అమరావతి నుంచి పల్లె పండుగ పనుల పురోగతిపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, డ్వామా పిడి ఎమ్. నాగమల్లేశ్వరరావు, ఎపిడి ఎస్.రామ్‌ప్రసాద్, డిఈ శ్రీరామకృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా




కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ,గుంతలులేని రహదారుల అభివృద్ధి పనులు చేపట్టడంలో భాగంగా జిల్లాలో 662 పనులను ప్రతిపాదించి 118.72 కిలో మీటర్ల మేర సీసీ రహదారుల అభివృద్ధి నిర్మాణ పనులను ఉపాధి హామీ పథకం కిందచేపట్టడం జరిగిందన్నారు.అందులోభాగంగా 120కిలో మీటర్లు మేర రహదారులను లక్ష్యాలను మించి అభివృద్ధి పనులు పూర్తి చెయ్యడం జరిగిందని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధుల

- తరువాయి 2లో..

# ఆపరేషన్ గరుడ...

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

మందుల మాఫియా ఆగడాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఆపరేషన్ గరుడ పేరుతో ఐజి ఈగల్ టీమ్ మెడికల్ మాఫియా గుండెల్లో దడ పుట్టిస్తోంది. శుక్రవారం ఏకకాలంలో ఉమ్మడి గోదావరి జిల్లాలలో అనేక బృందాలు తనిఖీలు చేపట్టాయి. పలు మెడికల్ షాపుల నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్ముతున్న మెడికల్ షాపు నిర్వాహకులపై కేసులు నమోదుతోపాటు కాలం చెల్లిన మందులు విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.డ్రగ్స్‌కు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్నా 1912 టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు చేయవచ్చని అధికారులు సూచించారు. ఆపరేషన్ గరుడ అనేది ఎపిలోని వివిధ నేరాలను అరికట్టడానికి ఉద్దేశించిన ఒకకార్యక్రమం.ఇది ప్రధానంగా రెండుఅంశాలపై దృష్టి పెడుతుంది. డ్రగ్స్ వాడకం, అమ్మకం పెరగడం వలన యువత చెడిపోతున్నారు. దీనిని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆపరేషన్ గరుడ పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం నేరం. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం-1940 ప్రకారం కొన్ని రకాల మందులను వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించడం చట్టవిరుద్ధం. అమ్మిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. మెరుపు దాడులతో మెడికల్ షాపుల, ఏజెన్సీల యజమానులు ఖంగు తిన్నారు.

**రాజమహేంద్రవరంలో తనిఖీలు...**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మెడికల్ ఏజెన్సీలు, మందుల షాపులపై విజిలెన్స్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, ఈగల్ బృందాలు దాడులు నిర్వహించారు. రాజమహేంద్రవరం గణేష్ చౌక్ తిరుమల శ్రీనివాస్ మెడికల్ ఏజెన్సీలో విజిలెన్స్ ఎస్పీ ఎం. స్నేహిత, డ్రగ్స్ ఏడీ నాగమణి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. డిజిపి ఆదేశాలతో మెడికల్ షాపులో నాలుగు ప్రత్యేక బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రాజమహేంద్రవరంలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా తిరుమల ఏజెన్సీలో విక్రయిస్తున్న ట్రమాడాల్, మత్తుమందు 255 ఇంజక్షన్లను విజిలెన్స్ ఎస్పీ స్నేహిత పట్టుకున్నారు. యువత కొంతమంది తప్పుడుగా వైద్యం కోసం వినియోగించే మత్తు కలిగించే మెడిసిన్స్‌ను విరివిగా వాడుతున్నట్లు సమాచారం అందిందని విజిలెన్స్ ఎస్పీ స్నేహిత తెలిపారు. అందుకే డిజిపి ఆదేశాలతో జిల్లాలో 16 చోట్ల దాడులు చేస్తున్నామన్నారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ ఏజెన్సీలో, మెడికల్ షాపులలో ట్రమాడాల్ ఇంజక్షన్లు, మత్తు కలిగించే సిరప్‌లు విక్రయించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తూర్పుగోదావరి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ స్నేహిత హెచ్చరించారు.

**అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తనిఖీలు...**డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురంలో ఆపరేషన్ గరుడ పేరుతో మెడికల్ షాపులపై విజిలెన్స్, పోలీసులు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మెరుపు దాడులు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిణి స్నేహిత ఆధ్వర్యంలో అమలాపురం పట్టణంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్, మందుల షాపులలో తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఆపరేషన్ గరుడను చేపట్టినట్టు విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ మధు వెల్లడిరచారు. విజిలెన్స్ దాడుల నేపథ్యంలో పట్టణంలో పలు మందుల షాపు నిర్వాహకులు మెడికల్ షాపులు మూసివేశారు. మెడికల్ షాపుల్లోని బిల్లులు, అనధికార మందుల వివరాలు ఆరా తీసారు. ఎన్ని మెడికల్ షాపులపై కేసులు నమోదు చేశారో తెలియాల్సి వుంది.

# స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను వీక్షించిన ఎంఎస్ఎంఈ ఛైర్మన్ శివశంకర్

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** విజన్ 2030 లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో యువత మరియు మహిళలకు ఉపాధి మరియు ఉద్యోగ అవకాశాలు నిమిత్తం, నైపుణ్యం పెంచుకునేందుకు, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు, మరొకరికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకునేందుకు దోహదపడేలా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా డ్రెడ్ ఐటి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ ట్రెనింగ్ సెంటర్స్‌లో శిక్షణ అందిస్తోంది.శుక్రవారం ఎంఎస్ఎంఈ ఛైర్మన్ టి.శివ శంకర్ మరియు కాకినాడ పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ సిహెచ్.గణపతి కాకినాడ రూరల్ వలసపాకల స్కిల్ డెవలప్మెంట్ ట్రెనింగ్ సెంటర్‌ని వీక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు ఆర్గనైజర్ సలాది శ్రీనివాస్ బాబు, రాధ, మాజీ సర్పంచ్ గింజాల శ్రీనివాస్‌రావు, మాజీ డిసిసిబి డైరెక్టర్ కొల్లుబోయిన సూరిబాబు, వర ప్రసాద్, లోవరాజు, కొల్లుబోయిన రాజు, గింజాల రాజు పాల్గొన్నారు.

# భూ పోరాటానికి కదలిన ఎర్రదండు

మొదటిపేజి తరువాయి

భూపోరాటం నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ వస్తున్నారని తెలియడంతో ఆ భూమిలో ఉన్న భూ కబ్జాదారులు పనిముట్లను పట్టుకొని పారిపోయారు. అనంతరం ఆ స్థలంలో ముగ్గులు వేసి ప్లాట్లు విభజించుకున్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ చేతుల మీదగా ముగ్గులతో హద్దులు వేసి మక్కులు వేశారు. ఈ అనంతరం జరిగిన సభకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ ఆనాటి వైయస్ జగన్ ప్రభుత్వం ఇళ్ల స్థలాల కొరకు కొమరగిరి పేజ్ టు 72 ఎకరాలు రైతులు వద్ద నుండి 32 కోట్లు వెచ్చించి భూమి కొన్నదని ఎన్నికల అనంతరం ఈ భూమిపై భూ కబ్జాదారుల కన్ను పడిందని ఆయన అన్నారు.అందులో భాగంగా 42 ఎకరాల భూమిని అక్రమంగా సాగు చేస్తూ అనుభవిస్తు న్నారని, దీనిపై రెవెన్యూ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆయన విమర్శించారు. కొమరగిరి విఆర్వోలు భూకబ్జాదారులకు సాయం చేస్తున్నారని ఆయన అన్నారు. గత నాలుగు నెలలుగా సిపిఐ రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలకు గ్రామీణ ప్రాంతాలలో పేదలకు మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని దశలవారీ పోరాటాలు నిర్వహించిందని, కొన్ని భూములలో భూపోరాట నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు.

ఈ పేదల భూమిపై ఇప్పటికే ముఖ్యమంత్రిని రెవెన్యూ శాఖ మంత్రిని కలుస్తామని ఈ కొమరగిరి భూ విషయంపై త్వరలో రెవెన్యూ శాఖ మంత్రి కలుస్తామని, జనసేన అధినేత ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్‌కి లేఖ రాస్తానని ఆయన తెలిపారు అప్పటికి ప్రభుత్వం పేద ప్రజలకు ఈ భూమిలో స్థలాలు ఇవ్వకపోతే మరొకసారి ఇక్కడే మేమే వచ్చి స్థలాలు పంపకాలు చేస్తామని ఆయన తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగ ప్రభాకర్ రావు మాట్లాడుతూ పేద ప్రజలకు దరఖాస్తులు రాసిందని తాసిల్దార్ ఆర్డీవోకు వినతుల అందజేసిందని అయినా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని వారం రోజుల కల్లా సర్వే చేసి ఈ పేదలకు భూమి పంచకపోతే తాడోపేడో తేలుస్తామని దేగ ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సాగు భూములు పంపిణీ చేయాలని వంద సంవత్సరాలుగా సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం పనిచేస్తుందని ఈ రాష్ట్రంలో వేలాది ఎకరాలు పేదలకు పంపిణీ చేసిందని ఆయన గుర్తు చేశారు. కొమరగిరి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఈ భూమి పంచేవరకు సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం మీకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. అధ్యక్షత వహించిన తాటిపాక మధు మాట్లాడుతూ 72 ఎకరాలను ఆక్రమించుకుని లబ్ది పొందాలని చూస్తున్న భూకబ్జాదారులకు వెంటనే భూమిని వదిలి వెళ్ళకపోతే సిపిఐ ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కే.బోడకొండ మాట్లాడుతూ కాకినాడ జిల్లా కలెక్టర్ వెంటనే పవన్ కళ్యాణ్‌తో మాట్లాడి, పవన్ కళ్యాణ్ కొమరగిరి ప్రాంతాన్ని పర్యటించి ఈ పేదలందరికీ న్యాయం చేయాలని ఆయన పేర్కొన్నారు.

సిపిఐ పిఠాపురం కార్యదర్శి శాఖ రామకృష్ణ వందన సమర్పణ చేస్తూ పిఠాపురం నియోజకవర్గంలో చాలామంది పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సొంతిల్లు లేక ఆర్థికంగా సతమతమవుతున్నారని వారందరికీ సిపిఐ అండగా ఉంటుందన్నారు. అనంతరం యు.కొత్తపల్లి డిప్యూటీ తాసిల్దార్ స్థలానికి విచ్చేసి 1400 మంది దరఖాస్తులను కే.రామకృష్ణ చేతుల మీదుగా స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సత్యనారాయణ, కేశవరపు అప్పలరాజు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ ఏ.భవాని, సమాచార హక్కుల వేదిక నాయకులు బల్ల సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నక్క శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కన్వీనర్ మేడిశెట్టి వీరబాబు, తూర్పుగోదావరి జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలపూడి సునీల్, ఏఐవైఎఫ్ తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.త్రిమూర్తులు, ఏఐవైఎఫ్ బాబి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కేతా గోవిందు, వాసంశెట్టి గురవయ్య, మేడిశెట్టి శీను, కొమరగిరి వార్డ్ మెంబర్స్ కొప్పిశెట్టి త్రిమూర్తులు, శాఖ ర్యూన్సీ, రాజకీయ పార్టీలతీతంగా సర్పంచులు, ఎంపీటీసీలు హాజరయ్యారు.

# 'ఉపాధి హామీ' పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలి

మొదటిపేజి తరువాయి

కృష్ణతేజ,ఆర్డబ్ల్యూఎస్ ఇతర ఉన్నతస్థాయిఇంజనీరింగ్ అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. సంబంధిత శాఖ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ నెల 22న ప్రపంచ జల దినోత్సవం కార్యక్రమం నిర్వాహణ, పల్లె పండుగ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, మినీ గోకులాలు, ఫారంఫండ్స్ ఇతర పనుల ప్రగతిని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. జిల్లాల కలెక్టర్లతో చర్చించారు. నిర్దేశించిన లక్ష్యంలోపు పనులు పూర్తి చేయడంతో పాటు భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై జిల్లా అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 22 శనివారం ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామం పంచాయతీ పరిధిలో ఫారంఫండ్స్ పనుల గ్రౌండింగ్ చేయాలన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులను తప్పనిసరిగా ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 196 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మాణానికి గాను 138 కిలోమీటర్లలో సీసీ రోడ్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. 804 మినీ గోకులను నిర్మించామని, 2500 ఫారంఫండ్స్ కు గాను 823 గ్రౌండింగ్ పూర్తి చేయడం జరిగిందన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం 123 కోట్ల పనులు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, డీపీవో రవికుమార్, జెడ్పీ డిప్యూటీ సీఈవో జి.రామ్ కుమార్,పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఏపీఎస్.శ్రీనివాసు, ఈఈ మల్లికార్జునరావు,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎన్.భారతి, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# మార్చి 22 నుంచి పామ్ పాంట్ పనులకు శ్రీకారం..

మొదటిపేజి తరువాయి

ప్రతిపాదించిన పనులని అనుసరించి, వొచ్చే ఆర్థికసంవత్సరంనుంచి ఉపాధి హామీ పథకంలో భాగంగా మరో 80 కిలో మీటర్ల మేర రహదారిఅభివృద్ధి పనులను చేపట్టేందుకు తగిన ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మార్చి 22వ తేదీన ఫామ్‌పాంట్స్ పనులకు శ్రీకారం చుట్టడంపై ప్రత్యేక ప్రణాళిక అమలు చెయ్యాలని ఆదేశించారు. జిల్లాకు నిర్దేశించిన 1500 లక్ష్యాలను సాధించేందుకు యిప్పటి వరకూ 893 మేర (59 53 శాతం) యూనిట్స్ చెందిన పరిపాలన ఆమోదం కోసం మంజూరు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన లక్ష్యాలను సాధించేందుకు క్షేత్ర స్థాయి అధికారులు తగిన ప్రతిపాదనలని అందచేయాలని పేర్కొన్నారు. జూన్ నెలాఖరు నాటికి జిల్లాకి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక అందచెయ్యాలన్నారు.ఫామ్ పాంట్స్ పంట సంజీవులుగా అభివృద్ధి చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఉపాధిహామీ పథకం పనులను సమర్ధవంతంగా చేపట్టడం ద్వారా జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రత్యేక గుర్తింపు పొందడం సాధ్యం అయిందన్న ఉప ముఖ్యమంత్రి వాక్యాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టరు పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలు, నిబద్ధత కలిగిన పనితీరు తో కూడిన ఉపాధి హామీ పథకం పనులని క్షేత్ర స్థాయిలో ప్రతిపాదించేలా పనుల పురోగతి ఉండాలని కలక్టర్ ప్రశాంతి స్పష్టం చేశారు.

# శ్రీ సత్యదేవుని ఆలయ వార్షికోత్సవం

**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం వీర వెంకట సత్యనారాయణస్వామి నూతన ఆలయం నిర్మింపబడి 13ఏళ్లు పూర్తిచేసుకుని 14వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెల్లవారుజామున వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు ఆంత్రాలయంలో ఉన్న శ్రీ స్వామి, అమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొల్పి, పంచామృతాలతో అభిషేకించి తదుపరి నూతన పట్టు వస్త్రములు సుందరంగా అలంకరించి, లక్ష కుంకుమ అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. 13 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆలయ వివిధ రకముల పుష్పములతో పూజా ప్రాంగణమంతా సర్వాంగ సుందరంగా అలంకరించారు. కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ అర్చకులు దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు దంపతులు, దేవస్థానం అధికారులు, ఆలయ అధికారులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఆరవ సైన్స్ ఎగ్జిబిషన్ "సై-లాండ్"- 2025




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి) సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో ఆరవ సైన్స్ ఎగ్జిబిషన్ "సై-లాండ్"- 2025 కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానం పెంపొందించి, నూతన ఆవిష్కరణలు జరిగే విధంగా విద్యార్థులలో సరికొత్త ఆలోచనలు రేకెత్తించే సైన్స్ ఎగ్జిబిషన్ "సై-లాండ్" రెండు రోజుల కార్యక్రమం ఆదిత్య కళాశాల క్రీడా మైదానంలో ఘనంగా ప్రారంభమైంది. ఆదిత్య కళాశాలలో బి ఎస్ సి, బీ కాం మరియు ఎమ్మెస్సీ చదువుతున్న విద్యార్థులు బృందాలుగా ఏర్పడి వారి ఆలోచనలకు సాంకేతికతను జోడించి వారు రూపొందించిన ప్రాజెక్టులను సైన్స్ ఎగ్జిబిషన్ "సై-లాండ్" లో ప్రదర్శించారు. కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్ , కృత్రిమ మేధ ,భౌతిక, రసాయన, జీవ, గణాంక శాస్త్రం, ఎలక్ట్రానిక్ మరియు కామర్స్ విభాగాల్లో 170 ప్రాజెక్టులను రూపొందించి, సమాజానికి వాటి ఉపయోగాలను వివరించారు. జ్యోతి ప్రజ్వలన మరియు ప్రార్థన గీతంతో ప్రారంభమైన సైన్స్ ఎగ్జిబిషన్ "సై-లాండ్" కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా అభ్యసించినప్పుడే పరిపూర్ణం అవుతారని అన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో అధునాతన ప్రయోగశాలలు ఉన్నాయని తెలిపారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్ జ్ఞాన వినిమయ కేంద్రం అని అన్నారు. విద్యార్థులు పరిశోధకులుగా ఎదగాలని అందుకు ఈ విధమైన సైన్స్ ఎగ్జిబిషన్స్ ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు రూపొందించిన నూతన ప్రయోగాలు తక్కువ ఖర్చుతో సమాజహితంగా ఉన్నాయని అన్నారు. రెండు రోజులు జరిగే ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ను వివిధ కళాశాలల విద్యార్థులు సందర్శిస్తారని, అందుకు తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. అన్ని రకాల విద్యా ప్రమాణాలు కలిగి ఉండడం వలన కళాశాలకు న్యాక్ ఏ ప్లస్ ప్లస్ గ్రేడ్, స్వయం ప్రతిపత్తి హోదా వచ్చిందని తెలిపారు. ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థులను వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను మరియు అధ్యాపకులను అభినందించారు

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టి-హబ్ సీఈఓ నీలం బాబ్జి రిబ్బన్ కత్తిరించి " సైలాండ్ సైన్స్ ఎగ్జిబిషన్' ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ పాఠ్య పుస్తకాల జ్ఞానంతో పాటు, ఆచరణాత్మక విజ్ఞానం పెంపొందించడానికి ఈ విధమైన కార్యక్రమాలు మేలు చేస్తాయని అన్నారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు సమాజానికి చాలా ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు పరిశోధన రంగం పట్ల ఆసక్తి చూపాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన క్రియాటివో ప్రాజెక్ట్ డైరెక్టర్ పి ఎస్ ఆర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందు ఉండడం అభినందనీయమని అన్నారు. ఆరు సంవత్సరాలుగా సై-లాండ్" సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం హర్షించదగ్గ విషయమని, ఎంతోమంది నూతన పరిశోధకులకు ఇలాంటి కార్యక్రమం నాంది పలుకుతుందని అన్నారు. ఉత్తమ ప్రాజెక్టు రూపొందించిన విద్యార్థులను అభినందించారు. "సై-లాండ్" సైన్స్ ఎగ్జిబిషన్లో ఫేక్ న్యూస్ డిటెక్టింగ్, ఆన్లైన్ కార్ పార్కింగ్, రోబో హ్యాండ్, బ్లాక్ హోల్ థియరీ , బిజినెస్ ఫోర్ కాస్టింగ్, బయోగ్యాస్ , ఆర్గానిక్ వేస్ట్ నుండి ఇథనాల్ తయారు చేయడం, సముద్ర జలాల నుండి ఇంధనాన్ని తయారు చేయడం, సోయా మిల్క్ తయారీ, మిల్క్ ప్లాస్టిక్ , లేజర్ హోం సెక్యూరిటీ, మెగా మార్ట్, చార్ట్ బాట్ వంటి ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి సైన్స్ ఎగ్జిబిషన్ "సై-లాండ్" ను నిర్వహించిన సైన్స్ విభాగాల అధ్యాపకులను, ఎగ్జిబిషన్ కో ఆర్డినేటర్ ఎన్ మూర్తి ని, క్లబ్ కోఆర్డినేటర్స్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డీన్ సిద్ధార్థ రెడ్డి , కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వి ఎస్ ఎన్ కుమార్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జీడీఎం చర్చికి భూమి బహుకరణ



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండలం వాడపాలెం గ్రామంలోని పెద్దపేటలో ఉన్న గోదావరి డెల్టా మిషన్ (జీడిఎం) చర్చికి పూర్వపు సంఘ కాపరిగా పనిచేసిన జాన్విన్డ్ ఆయన భార్య నేతల రాజేశ్వరి కు చెందిన నాలుగు సెంట్లు స్థలాన్ని చర్చికి బహుకరించినట్లు సంఘ కాపరి బూల జోసెఫ్ శుక్రవారం తెలిపారు. 1890 సంవత్సరంలో ఈ చర్చిని స్థాపించినట్లు ఆయన తెలిపారు. చర్చికి ఈ స్థలం ఇవ్వడం పట్ల సంఘస్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సాధుబాబు,ఏసుదాసు, అర్జున్ ప్రసాద్,స్టాలిన్ బాబు,చంటి,గంగరాజు, సంఘ పెద్దలు,యూత్, స్త్రీల సమాజం, సండే స్కూల్ పిల్లలు కలిసి రాజేశ్వరిని ఘనంగా దుశ్శాలువలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## జెఎన్టీయుకె విద్యార్థికి (గేట్)-2025 పరీక్షల్లో జాతీయ స్థాయిలో 9వ ర్యాంకు

### - అభినందించిన ఉపకులపతి ప్రసాద్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్టియుకె ప్రాంగణంలో ది.21.03.2025 శుక్రవారం ఉదయం విసి ఛాంబర్ నందు గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ (గేట్)-2025 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి 967 స్కోర్తో జాతీయ స్థాయిలో 9వ ర్యాంకు సాధించిన యుసిఇకె ఈసిఈ విభాగం విద్యార్థి సిహెచ్.సాయి చరణ్ను ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్కె.ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్కె.ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సాధనతో కృషి చేస్తే ఉత్తమ ర్యాంకులు సాధించవచ్చునన్నారు. విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు పట్టుదలతో చదివినపుడు విజయాన్ని సునాయాసంగా అందుకోగలరన్నారు. రాబోయే కాలంలో పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జెఎన్టియుకె కీర్తిని ఇనుమడింపజేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఇన్ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, ఐఐఐపి&టి డైరెక్టర్ ప్రొ.బి.టి.కృష్ణ, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్రావు, ఈసిఈ విభాగాధిపతి డా.బి.లీలాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిశీలన



**పెద్దాపురంరూరల్,మేజర్న్యూస్:** పెద్దాపురం తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం పిజిఆర్ఎస్ ధరఖాస్తులను కె.ఆర్.సి. స్పెషల్ డిప్యూటి కలెక్టర్ జి.రత్నామణి పరిశీలించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి, పరిష్కార పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, డిప్యూటి తహశీల్దార్ టి.కాంతారావు, పిజిఆర్ఎస్ ఫిర్యాదుదారులు తదితరులు ఉన్నారు.

# పి4 పాలసీపై సమీక్ష - ఎంపిడిఓ డి.శ్రీలలిత




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ఎంపిడిఓ డి.శ్రీలలిత అధ్యక్షతన పి4 పాలసీలపై సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రామ సభల నిర్వహణ, గ్రామ పంచాయతీ కార్యాలయాల యందు సోలార్ విద్యుత్ సదుపాయ ఏర్పాటు, వేసవి చలివేంద్రాల ఏర్పాటు, అలాగే శనివారం నిర్వహించనున్న జలదినోత్సవ కార్యక్రమాలు, ఎంఎస్ఎంఇ ద్వారా వ్యాపారుల సబ్సిడి రుణాలు, ఉద్యం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ, తదితర వాటిపై ఎంపిడిఓ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ గణపతి, ఇండస్ట్రీయల్ ప్రమోషన్ అధికారులు సందీప్, ఏ.వీరభద్రరావు, తదితరులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి గురుకుల పాఠశాల నందు 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

### - ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి ఏపీ గురుకుల బాలికల పాఠశాల నందు ఐదవ తరగతి ప్రవేశానికి గిరిజన బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. 2024-25 నాలుగో తరగతి పూర్తి చేసుకొని 5 వ తరగతి(2025-26) కి అడ్మిషన్స్ కొరకు ఈనెల 25 వరకు అడ్మిషన్లు జరుగుతాయని ఆయన తెలిపారు. విద్యార్థి ఆధార్ కార్డు తల్లి ఆధార్ కార్డు విద్యార్థి ఫోటో విద్యార్థి సంతకం ఫోన్ నెంబరు క్యాస్ట్ సబ్ కాస్ట్ సర్టిఫికెట్, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల పేరు చదివిన మీడియం (తెలుగు,ఇంగ్లీష్ )వివరాలు కావాలన్నారు. మరిన్ని వివరాలకు ఈ నెంబర్కు 7569151742 సంప్రదిం చాలన్నారు.. ఎస్సీ, బీసీ, ఓసి విద్యార్థులకు రోస్టర్ ప్రకారం సీట్లు కేటాయించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ఓటరు జాబితా సవరణపై తగు సూచనలు సలహాలు తెలియజేయాలి

**– రాజకీయ పార్టీలను కోరిన జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి రాజకీయ పార్టీలు తగు సూచనలు సలహాలు తెలియజేయాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.ఎల్.ఎన్. రాజకుమారి కోరారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లాస్థాయి సూచనలు సలహాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణను మరింత పారదర్శకంగా, పటిష్ఠంగా చేపట్టడానికి తరచూ సలహాలు సూచనలు ఇవ్వాలని ప్రతినిధులను కోరారు. ప్రతి మూడు మాసాలకు ఒకసారి 18 సంవత్సరాల నిండిన వారు ఓటర్‌గా నమోదు చేసుకునే వెసులుబాటు ఉందని, సమీపంలోని గ్రామ సచివాలయాలను సందర్శించి ఓటర్ గా నమోదు చేసుకొన వచ్చునన్నారు. వయసుల వారీగా ప్రస్తుతం కొనసాగుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఫారం 6, 7, 8 ల క్లెయిమ్లను పారదర్శకంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ నమోదు ప్రక్రియకు సంబంధించి ఏవైనా ఆభంతరాలు, వినతులు ఉంటే ఎప్పటికపుడు తమ దృష్టికి తీసుకుని రావాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. పోలింగ్ కేంద్రాలకు కనీసం 2 కి.మీ. దూరంలోపే ఉన్నాయని అంతకంటే ఎక్కువ దూరం ఉంటే ప్రత్యేక పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేసేందుకు ఎన్నికల సంఘం అనుమతి ఇస్తుందన్నారు. ఇంకా ఎక్కడైనా అవసరం అనుకంటే తగిన ప్రతిపాదనలు సమర్పిస్తామన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలు, ప్రక్రియల గురించి రాజకీయ పార్టీలు అవగాహన పెంపొందించుకోవాలన్నారు.

ఏ రకమైన ఎన్నికనైనా సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి రాజకీయ పార్టీల సహకారం అత్యంత అవసరమన్నారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీ తోపాటు అవసరమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, క్లెయిములు, అభ్యంతరాల పరిష్కారం, అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, మార్పు వంటి అంశాలపై తగిన సలహాలు, సూచనలు తీసుకొని అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఆ మేరకు ఇకపై ప్రతి నెల గుర్తింపు పొందిన వివిధ పార్టీల ప్రతినిధులతో నియోజకవర్గ, జిల్లాస్థ యిలలో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలను సూచనలను తీసుకొని ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుగ్గా ఉండి వారి దృష్టికి వచ్చిన ఎన్నికల అంశాలు ఏమైనా ఉంటే వాటిని సమావేశంలో తెలియజేయాలన్నారు. ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిదిద్దడం వలన స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారవుతుందని తద్వారా రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితా విశ్వాసం కలుగుతుందన్నారు. టిడ్కో గృహాలలో ఉంటున్న వారికి ఇంకా స్థానికంగానే ఓటు హక్కు ఉందని వీరు ఓట్లను టిడ్కో ప్రాంతానికి మార్పు చేయాలని ప్రతినిధులు కోరగా ఆ విధంగా చర్యలు చేపడతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం తరపున అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, భారతీయ జనతా పార్టీ తరపున దూరి రాజేష్, జనసేన తరఫున చిక్కాల సతీష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున వడ్డీ నాగేశ్వరరావు, బహుజన సమాజ్ పార్టీ తరపున భవాని, ఉప తాసిల్దార్ శివరాజ్, జూనియర్ అసిస్టెంట్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాలకు, గంజాయికి యువత బానిస కావద్దు -సీఐ టి.గణేష్




**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :**ఎస్పీ డి.నరసింహ కిషోర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి గంజాయి మరియు మత్తు పదార్థాలకు బానిసలు అయ్యి నేర ప్రవృత్తి కలిగి ఉండి , వారిలో మంచి ప్రవర్తనతో ఉంటున్న వ్యక్తులతో ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ నుండి సాయిబాబా గుడి వరకూ గంజాయి కి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ మరియు సాయిబాబా గుడి సెంటర్ నందు మానవహారం నిర్వహించినారు. యువత గంజాయి, మత్తుపదార్థాలకు బానిసలు కావద్దని, గంజాయితో పట్టుబడితే కఠినచర్యలు తప్పవని సీఐ టి గణేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ సీఐ గణేష్ మరియు ఎస్సై క్రాంతి కుమార్ మరియు హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాసు, మూర్తి, లిఆటో యూనియన్ ప్రెసిడెంట్ బుజ్జిలతోపాటు స్థానికులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఆమోదంపై ఎమ్మార్పీఎస్ హర్షణీయం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర మంత్రివర్గం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించడం హర్షణీయమని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షురాలు రాచర్ల అరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మెర్లపాలెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు అభినందన సభ నిర్వహించారు. ముందుగా బాబు జగజీవన్‌రామ్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ 30 ఏళ్లుగా జాతి కోసం ఎన్నో త్యాగాలు చేస్తూ మాదిగ జాతి 110 తరాల భవిష్యత్తు అయిన రిజర్వేషన్ వర్గీకరణ కోసం పోరాటం చేసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి అందుకు సహకరించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావులు అందించిన సహకారం మరువలేనిదని పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు కొనియాడారు. నాయకుల చిత్ర పటలకు పాలాభిషేకం చేసి పలువురికి స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకున్నారు సమావేశంలో జిల్లా ఎం.ఆర్.పి.ఎస్. ఉపాధ్యక్షులు కొమ్మర వీర రాఘవ మాదిగ, జిల్లా ఎం.ఎస్.పి ప్రదాన కార్యదర్శి గంధం యాకోబు మాదిగ, తోత్తరమూడి శ్రీనివాస్ మాదిగ, కముజు శ్రీను మాదిగ, ముప్పిడి రాజు, మండల ఎం.ఎస్.పి అధ్యక్షులు పోసిపో మీరా సాహెబ్, ఎం.ఎస్.పి అధ్యక్షులు కొడమంచిలి చిరంజీవి, యార్లగడ్డ మమ్ము, కాకిలేటి శ్రీను, పల్లేటి నరసయ్య, దిరిసిన ఆంజనేయులు, యార్లగడ్డ సుదీర్, లంక ప్రేమకుమార్, ప్రవీణ్, కొమ్మర సత్తియ్య, కొమ్మర రాంబాబు, మనోహర్, కౌలురి సుందరరావు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఎస్సి వర్గీకరణకు 30 ఏళ్ళ పాటు జరిగిన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరులకు నివాళులు అర్పించారు.

# అన్న క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక 40వ వార్డు నందలి గల వివేకానంద పార్క్ ఆవరణలో గల అన్న క్యాంటీన్ ను కమీషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహారం అందించే వేళలు, సదుపాయాలు మరియు ఆహార పదార్థాలు నాణ్యత పై క్యాంటీన్ వద్ద ఉన్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యత పై సదరు ప్రజలు హర్షం వ్యక్తం చేసియున్నారు. క్యాంటీన్ నిర్వహణ సక్రమంగా జరగాలని ప్రజల వద్ద నుండి ప్రతిస్పందనకు, అనుగుణంగా వ్యవహరించాలని సిబ్బందిని ఆదేశించారు. కమీషనర్ వెంట వార్డు నోడల్ అధికార్లు ఉన్నారు.

# చిన్నారుల పోషణపై అవగాహన

**– పోషన్ భీ పడాయి భీ రెండవ రోజు శిక్షణ కార్యక్రమం**



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** పోషన్ భీ పడాయి భీ లో రెండవ రోజు శిక్షణ కార్యక్రమం వాకతిప్ప హై స్కూల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ సిహెచ్.కె.దుర్గాదేవి నవచేతన 0–3 సంవత్సరాల పిల్లలను పర్యవేక్షణ ఎలాంటి ఆహారం పెట్టాలి అని, 3–6 పిల్లలకు ఇసిసిఇ ద్వారా నాణ్యమైన విద్యను అందించాలన్నారు. అలాగే సూపర్‌వైజర్స్ 1000 రోజులు సంరక్షణ, స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలు, 0–6 పిల్లలకు తల్లిపాలు, నవజాత శిశు సంరక్షణ, బరువు తక్కువ పిల్లలు, తల్లి ఇచ్చే సరైన పద్ధతి, కృత్రిమ ఆహారం మరియు బాటిల్ ఫీడింగ్ యొక్క ప్రమాదాలు, తీసుకోవాల్సిన పోషకాహారం ఇంకా అనేక విషయాలు పై శిక్షణ ఇవ్వడం జరిగింది. 7వ నెల నుండి పిల్లలకు ఆహారంలో వైవిధ్యం, స్థూల మరియు సూక్ష్మ పోషకాలు అంటే ఏమిటి? అతి తీవ్ర లోప పోషణ, తీవ్ర లోప పోషణ పిల్లలను గుర్తించి వారికీ ఇవ్వవల్సిన ఆహారం గూర్చి, గృహ సందర్శనలలో తల్లులకు అవగాహన కల్పించడం వంటి విషయాలపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. సూపర్వైజర్స్ అనంతలక్ష్మి, సారమ్మ, శ్రీదేవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వన దుర్గ అమ్మవారి ఆలయంలో చండీ హెూమం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో క్షేత్ర పాలకురాలిగా విరాజిల్లుతున్న శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ఘనంగా చండీ హెూమం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ వనదుర్గ అమ్మవారిని వివిధ రకముల పుష్పములతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వ్రత పురోహితులు అమ్మవారికి శ్రీ సూక్తం, పురుష సూక్తం, మూల మంత్రములు, నవగ్రహ అర్చన నిర్వహించి 11 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హెూమం నిర్వహించిన భక్తులకు వేద పండితులు వేద ఆశీర్వచనం గావించగా, ఆలయ అర్చకులు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ అర్చకులు, వ్రత పురోహితులు, దేవస్థానం అధికారులు, భక్తులు, గ్రామస్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# "ఎన్ఏబిఎల్ అక్రిడిటేషన్ మరియు దాని ప్రయోజనాలు" అంశంపై అవగాహన సదస్సు






**– జెఎన్‌టియుకె స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఉదయం సెనేట్ హాలు నందు ఎన్ఏబిఎల్ గున్వత్త యాత్రలో భాగంగా నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ & కాలిబ్రేషన్ లేబొరేటరీస్ (ఎన్ఏబిఎల్) సహకారంతో జెఎన్‌టియుకె స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో "ఎన్ఏబిఎల్ అక్రిడిటేషన్ మరియు దాని ప్రయోజనాలు" అనే అంశంపై ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ మరియు పరిశ్రమల ప్రతినిధులకు అవగాహన సదస్సు నిర్వహించారు. స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ డైరెక్టర్ & విభాగాధిపతి ప్రొ.ఎం.రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాధ్ విచ్చేయగా విశిష్ట అతిథిగా బెంగుళూర్‌లోని క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూసిఐ) డైరెక్టర్ & ఎన్ఏబిఎల్ రీజనల్ హెడ్ శ్రీకాంత్ రామచంద్రయ్య, అతిథిగా ఎన్ఏబిఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీరామ్ వేదికనలంకరించారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాధ్ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలతో కూడిన పరీక్షలను నిర్వహించడంలో ఎన్ఏబిఎల్ గుర్తింపు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. జెఎన్‌టియుకె ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీ ఎన్ఏబిఎల్ గుర్తింపు పొందడం ద్వారా పరిశ్రమలకు అనుగుణంగావిద్యార్థులను తీర్చిదిద్దుతున్నావ ఎన్నారు. ఎన్ఏబిఎల్ రీజనల్ హెడ్ శ్రీకాంత్ రామచంద్రయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్ఏబిఎల్ గుర్తింపు పొందిన పరిశ్రమలు, ప్రయోగశాలలు 9వేలకు పైగా ఉన్నాయన్నారు. ఉన్నతమైన నాణ్యతా ప్రమాణాలను పాటించే పరిశ్రమలకు, ప్రయోగశాలలకు ఎన్ఏబిఎల్ గుర్తింపునివ్వడం జరుగుతుందన్నారు. వికసిత్ భారత్-2047ను దృష్టిలో ఉంచుకుని ఎన్ఏబిఎల్ ద్వారా కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, ఇందులో భాగంగా నిర్మాణంలో ఉన్న భవనాలు, ఆసుపత్రులకు చెందిన నిర్మాణ సామాగ్రిని పరీక్షించడం, రైతులకు బాసటగా నిలిచేందుకు పంట పొలంలోని మట్టిని పరీక్షించి తగు సూచనలు చేయనున్నామన్నారు.

స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ డైరెక్టర్ & విభాగాధిపతి ప్రొ.ఎం.రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ మరియు ఎన్ఏబిఎల్ గుర్తింపు పొందిన ఏకైక ప్రయోగశాల జెఎన్‌టియుకె ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీ మాత్రమే ఉందన్నారు. జెఎన్‌టియుకె ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీ ద్వారా రాష్ట్రంలోని వివిధ పరిశ్రమలు, ప్రభుత్వ శాఖలకు చెందిన ఆహారం, నీటి పరీక్షలను నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నామన్నారు.అనంతరం ఎన్ఏబిఎల్ రీజనల్ హెడ్ శ్రీకాంత్ రామచంద్రయ్య, ఎన్ఏబిఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీరామ్‌లు ఎన్ఏబిఎల్ గుర్తింపు ప్రక్రియ, నాణ్యతా పరీక్షలు, సేవల నాణ్యత, ప్రయోగశాలల నిర్వహణ, అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా చేపట్టే ప్రక్రియ, క్లయింట్‌లకు మెరుగైన సేవలందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సదస్సులో భాగంగా పరిశ్రమలు మరియు వివిధ సంస్థల ప్రతినిధుల సందేహాలను వారు నివృత్తి చేశారు.ముందుగా ఎన్ఏబిఎల్ రీజనల్ హెడ్ శ్రీకాంత్ రామచంద్రయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీరామ్‌లు ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ఎన్ఏబిఎల్ చేపడుతున్న కార్యక్రమాలను, గుర్తింపు ప్రక్రియను వివరించారు. విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలలో ఉన్న ప్రయోగశాలలకు ఎన్ఏబిఎల్ గుర్తింపు వచ్చేందుకు సహకరించాలని, దీని ద్వారా జెఎన్‌టియుకె ఇతర విశ్వవిద్యాలయాలకు మరియు అనుబంధ కళాశాలలకు రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఓఎన్‌జిసి, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, అపెక్స్ ఫ్రోజన్ ఫుడ్స్, స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ (ఎస్ఐఎఫ్‌టి), గ్రీన్‌కో, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి, రీజనల్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్, దేవీ ఫిషరీస్, శ్రీ విజయ దుర్గా లేబొరేటరీస్, రీజనల్ రీసెర్చ్ అనలిటికల్ లేబొరేటరీ, ఎస్‌విఆర్‌జి ప్రైవేట్ లిమిటెడ్, అవంతి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, ఆర్ఎస్ఎస్ కాలిబ్రేషన్, వైష్ణవి ఎన్విరో ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, శిసాయి జియో కన్సల్టెన్సీ, జిఎస్‌పిసి ల్యాబ్, కోస్టల్ ఆక్వా సంస్థల అధికారులు, ప్రయోగశాలల నిపుణులు, క్వాలిటీ మేనేజర్‌లు, వ్యాపార ప్రతినిధులు, రెగ్యులేటరీ నిపుణులు, స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.


# కులవృత్తుల సంఘ సభ్యులతో సమావేశం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో గల మెప్మా విభాగం నందు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి పట్టణంలో గల కులవృత్తుల సంఘ సభ్యులతో సమావేశం ఏర్పాటుచేసి ఆదరణ పథకం-3 పై వివరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, తాతాజీ, మెప్మా సిఓలు శ్రీదేవి, నర్గీస్, పెద్దాపురం పట్టణంలోని కుల వృత్తిదారుల సంఘ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, వెల్ఫేర్ సెక్రటరీలు, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యాతగిరి మధ్వ పంచాంగం సమర్పణ



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** గత 54 సంవత్సరాలుగా విడుదలవుతున్న యాతగిరి మద్వపంచాంగం మాద్వగ్రస్తులకు అందుబాటులోకి తీసుకొచ్చామని, శ్రీరమాసహిత సత్యదేవమందిరంలో గురుదేవులైన శ్రీ సత్యాత్మతీర్థ స్వామిజీ స్మరణతో భగవంతునికి సమర్పణచేసామని ప్రచురణ కర్త డాక్టర్ యాతగిరి పరశురామ్ తెలిపారు. పంచాంగం ప్రతులను స్వామివారికి మాధ్వపురోహితులు యాతగిరి మధ్వేష్ సమర్పించి ప్రత్యేక పూజలు చేసారు. ఈ విశ్వావసు నామపంచాంగం కావలసినవాళ్లు ఫోనులో గాని వాట్సాప్ ద్వారా వారి చిరునామా తెలియపరచిన ఉచితంగా అందజేయపడుతుందని వివరించారు.

ఈ సంవత్సరం పంచాంగంలో సంధ్యావందనాలు, గురు మంత్రం, గోపూజ, అమావాస్య తర్పణం, గ్రహణ విశేషాలతో పాటు రాశి ఫలాలు ప్రచురించడం జరిగిందన్నారు. ఉత్తరాది మఠాధితులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ పవిత్ర స్థానం ఆచరించిన కుంభమేళా విశేషాలు, ఉత్తర భారతదేశంలో ఉత్తరాది మఠాధితులు ఆధ్యాత్మిక పర్యటన, అయోధ్య రాములవారికి సమర్పించే స్వర్ణ రజిత ధనుర్భావన విశేషాలు, దామోదర స్తోత్రం, అష్టవిమ్‌సతి మూర్తి స్తుతి, శ్రీ సత్యాత్మ తీర్థ శ్రీపాద విరచిత శ్రీ సత్య ప్రమోద తీర్థ స్తుతి, ముంబై నగరంలో శ్రీమహులి ఆచార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మహాభారత మంగళ మహొత్సవం, గోపూజ మహిమపై పండిత కానుగోవి ప్రసంగం. యువాత్మ చే సైంటిస్ట్ డాక్టర్ జయతీర్థకు సన్మాన విశేషాలు, ఈ సంవత్సరం భాగ్యనగరంలో శ్రీ ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామి చాతుర్మాస్యదీక్ష విశేషాలు, గో పద్మ వ్రతం, వైశ్య దేవ మంత్రం, గురువుల నామ స్మరణ వైభవం (స్వానుభవం) ప్రస్తావించడం జరిగిందని వివరించారు. పంచాంగ ప్రతుల కోసం వై.వి.పరశురాం, సెల్ నెంబర్ 98484 84192లో సంప్రదించవచ్చు అన్నారు.

# 200 మందికి ఉచిత కంటి పరీక్షలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట భాస్కర్ కాలనీ ఇమ్మానుయేల్ చర్చిలో గురువారం నిర్వహించిన ఉచిత నేత్ర శిభిరంలో 200 మందికి కంటి పరీక్షలు జరిపారు.వారిలో 23 మందిని ఆపరేషన్ లకు ఎంపిక చేశారు.బ్లెస్సింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో, పిఠాపురం సిఎంసి సౌజన్యంతో నిర్వహించిన శిబిరాన్ని వార్డు కౌన్సిలర్ పాగా సురేష్ కుమార్ ప్రారంభించారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన శిభిరంలో 200 మంది ప్రజలు పాల్గొనగా వారికి వైద్య పరీక్షలు జరిపి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. 28 మందిని కళ్ళజోళ్లకు ఎంపిక చేశారు.అలాగే 23 మందిని ఉచిత ఆపరేషన్ లకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శిభిరంలో పాల్గొన్న ప్రజలకు, వైద్య సిబ్బందికి బ్లెస్సింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్, డా. టి బ్లెస్సింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ శిభిరంలో సిఎంసి నేత్ర వైద్యులు డా.అమృత లాల్, సిబ్బంది, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు టి మోసెస్ అభిషేక్, కార్యదర్శి టి సూర్యకుమారి, బోర్డు ఆఫ్ డైరెక్టర్లు షేర్లి క్రిస్టియనా, పి ఆనంద్ బాబు, జె జయరాజ్, పురుషోత్తం దాస్ లంక, విజాన్, ఎం ఎ జేమ్స్, చందు స్టీఫెన్, తదితరులు పాల్గొని సేవలనందించారు.

## వర్గీకరణ బిల్లు పెట్టిన చంద్రబాబు సిగ్గులేని ఎంపీ ఎమ్మెల్యేలు బయటకు రావాలి

**– జిల్లా బిఎస్పీ నాయకులు మాత సుబ్రహ్మణ్యం**




**సామర్లకోట, మేజర్‌న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ పేరుతో మాల- మాదిగలను విడగొట్టే కుట్ర ఎప్పటినుంచో జరుగుతోంది దానికి ఆద్యం పోస్తున్న మనువాద పార్టీలు వాటి సంక నాకుతున్న మంద కృష్ణ మాదిగ వీటన్నిటినీ ఎదుర్కొంటూ పోరాటం చేస్తున్న, మాలలు కానీ గత కొన్ని రోజులుగా వర్గీకరణ అంశాన్ని విడిచి పెట్టి మనకెం దుకులే అనుకుంటూ మాలలు స్వార్ధపరులుగా మారిపోయారు కాబట్టే కూటమి ప్రభుత్వం నుంచి చంద్రబాబు నాయుడు వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టే ధైర్యం చేశాడు దానికి నిరసనగా ఉద్యమం చేయవలసిన బాధ్యత కలిగిన మాలలు సిగ్గు లేకుండా ఇంట్లో కూర్చున్నారు వర్గీకరణ కోసం పోరాడుతున్న నాయకులను అరెస్టులు చేస్తామన్నారు సిగ్గులేని మాలల్లారా మీ కోసం కాకపోయినా మీ భవిష్యత్ తరాల కోసం ముందుకు కదలాలని జిల్లా బిఎస్పీ నాయకులు మాత సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు.

## అమ్మ వారి ఆలయ అభివృద్ధికి రూ.10 వేల ఆర్థిక సహకారం



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం పట్టణం ఏడు కాలువల గ్రామంలో నూతనంగా పునః ప్రతిష్ట చేసిన శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయానికి శ్రీరామ హిందూ ఆధ్యాత్మిక సమాజ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రొద్దుటూరుకి చెందిన భక్తులు సాయి తేజస్వి కుటుంబ సభ్యుల సహకారంతో ఆలయ అభివృద్ధి నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహకారం అందించారు. ఆలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో భాగంగా పిఠాపురం వేణుగోపాలస్వామి అర్చకులు విజయ జనార్ధనా చార్యులు సేవా సంఘం సభ్యులు చేతుల మీదుగా... ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఆలయ గర్భగుడిలో టైల్స్ వేయుటకు గాను రూ. 18 వేల రూపాయల అంచనాతో పనులు ప్రారంభించగా... ముందుగా ఈ ఆర్థిక సహకారాన్ని అందించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ఉపాధ్యక్షులు అప్పలరాజు, బాబు సభ్యులు సుబ్రహ్మణ్యం, సలహాదారుడు వీరబాబు, శ్రీనివాసు, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మ ముహూర్తం విశిష్టత.!!



నలుబై ఎనిమిది నిమిషములు సూర్యోదయానికి ముందుగా మేల్కొని, తమతమ పాఠ్యాంశాలను అధ్యాయనము చేయుట చాలా మంచిదని పెద్దలు చెబుతారు. ఈ సమయాన్నే బ్రహ్మ ముహూర్తమని అంటారు. కాని పెద్దల మాటను ఈ విషయంలో చాల మంది పిల్లలు పెడచెవిన పెడతారు. ఇందులోని వాస్తవమేమిటంటే, ఈ సమయంలో చదివిన చదువు బాగా ఒంటబట్టి గుర్తుంటుంది. ఒక పరిశోధనా సంస్థ విద్యలో వెనకబడటంపై అధ్యాయనం జరిపి అలాంటి విధ్యార్థులు బ్రహ్మ ముహూర్తమున చదివిన ఫలితం బాగా ఉంటుందని నిర్ధారించారు. సూర్యోదయానికి నలుబై ఎనిమిది నిమిషాలకు ముందు బ్రహ్మ ముహూర్తము ప్రారంభమవుతుంది. ఈ శుభకాలానికి చదువుల తల్లి సరస్వతీ దేవి యొక్క పతి పేరు పెట్టడం జరిగింది. కళాభ్యాసం కూడా ఈ సమయమున చేయాలని విశ్వసింపబడుతోంది. ఈ సమయాన్ని సరస్వతీ యానం అని కూడా అంటారు.

బ్రహ్మ ముహూర్తే ఉత్తిష్ఠే స్వాస్థ్య రక్షార్థ మాయుషః
తత్ర సర్వార్తి శాంత్యర్థం స్మరేచ్ఛ మధుసూదనమ్

బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేచి మాధవుని స్మరణతో కార్యోన్ముఖులైన వారికి ఆరోగ్యం, రక్షణ, ఆయుష్షు, సర్వ సంపదలు, సుఖ శాంతులు లభిస్తాయి.'"ఆలస్య కుతో విద్యా అవిద్యస్య కుతో ధనమ్ అధనస్య కుతో మిత్రం అమిత్రస్య కుతో సుఖం"ఆలస్యంగా లేచే వానికి విద్య ఎలా వస్తుంది? విద్య లేకుండా ధనం ఎలా? ధనం లేకుంటే మిత్రులుండరు. ఇవి లేకుంటే సుఖముండదు. తెల్లవారుజామున లేచి ఆరోజు ఆరోగ్యంతో నిద్రలేచి నందుకు సృష్టి-స్థితి-లయ కర్తలకు ధన్యవాదాలు తెలుపుకుంటూ ఆ రోజు చేయాల్సిన పనులు స్మరించుకుని నియమబద్ధంగా కర్తవ్యాన్ని నేరవేరుస్తానని సంకల్పం తీసుకుంటూ, దైనందిన కార్యక్రమాలలో నిమగ్నం కావాలి. కశ్యప ప్రజాపతికి వినీతకి పుట్టిన అనురుడు వినీత తొందరపాటు వల్ల జన్మతోనే కాళ్లు లేకుండా జన్మించాడు. బ్రహ్మదేవుడు అతణ్ణి సూర్యరథానికి సారధిగా నియమించి అతను (అనూరుడు) సూర్య రథాన్ని తీసుకువచ్చే సమయానికి ఎవరు నిద్ర లేచి కార్యసాధనలో నిమగ్నులవుతారో వారిపై ఏ గ్రహం, నక్షత్రం చెడు ప్రభావం చూపలేదని వరమిచ్చాడని ఒక కథ.

మహర్షి శుశ్రుతుని ప్రకారం తెల్లవారు జాము సమయం ( బ్రహ్మ ముహూర్తం) అమృతం వంటిది. అధర్వణ వేదం ప్రకారం ఈ సమయంలో చేసే సాధన వల్ల సత్వగుణ సంపద పెరుగుతుంది. సూర్యోదయం తర్వాత కూడా నిద్రిస్తే తమోగుణం (బద్ధకం, ఆలస్యం, అజాగ్రత్త...) పెరుగుతుంది. అర్ధరాత్రి దాటే వరకూ మెలకువగా ఉండడం వల్ల రజోగుణం (క్రోధం, దంభం, దర్పం, విపరీత ప్రతిస్పందన...) పెరుగుతుంది. అందుకే తెల్లవారు జామున ఆలోచించు, పగలు కార్యోన్ముఖుడివికా! రాత్రి నిద్రోన్ముఖుడివికా! అంటారు మన మహర్షులు. తెల్లవారు జామున ఆలోచించి ప్రణాళికలు వేసుకోవటం వల్ల వ్యూహాత్మకంగానూ, ముందు చూపుతోనూ ఆలోచించి ప్రతి స్పందించగల్గుతాం అంటారు అమెరికా మాజీ విదేశాంగ మంత్రి కండోలిజా రైస్. తెల్లవారు జామున అంతర్ముఖులమై మేథోమథనం చేస్తే మనలోనే మనకు ఎన్నో విషయాలు అవగతమవుతాయి.తెల్లవారు జామున లేచే వారికి సూర్యుడి నుంచి, చంద్రుడి నుంచి, నక్షత్రాల నుంచి కాంతి లభించటం వల్ల అది అత్యంత శక్తివంతమైన సమయమనీ, ఆ సమయంలో లేచే వారి జీవితం కాంతివంతమవుతుందని ఉపనిషత్తులు చెబుతున్నాయి. భగవంతుడిచ్చిన శక్తి అందరిలోనూ ఉంది. కానీ దాన్ని జాగృతం చేయాల్సిన బాధ్యత మనదే. శరీరాన్ని, మనసును ప్రకృతిలో లీనం చేసి మన కర్తవ్యాన్ని మనం నిర్వర్తిస్తుంటే శరీరానికి ఆరోగ్యం, మనసుకు ఆహ్లాదం మనవెంటే ఉంటాయి. "కర్తవ్యమ్ ఆచారం కామమ్ అకర్తవ్యమ్ అనాచారమ్ తిష్ఠతి ప్రాకతాచారో యసః ఆర్య ఇతిస్మృతః"

చేయవలసిన పనులు చేయవలసిన సమయంలో చేస్తూ, చేయకూడనివి వదిలేస్తూ సదాచారంతో మసలేవాడే ప్రాజ్ఞుడు, వివేకవంతుడు.'తెల్లవారు జాము సమయం ఎంతో శక్తివంతమైంది. పవిత్రమైంది'. ఈ సమయంలో లేచి పని చేసుకుంటూ ఉంటే అసలు చెడు తలంపులు వచ్చేవి కావు. ఎప్పుడైనా అనివార్య కారణాల వల్ల తెల్లవారు జామున లేవలేకపోతే ఈ ప్రపంచం నన్ను వదిలేసి తన పనిని ప్రారంభించేసిందని నాలో నేనే సిగ్గుపడేవాడినంటారు.. లోకమాన్య బాలగంగాధర్ తిలక్! తెల్లవారు జామున లేవటం అనేది ఒక బాధ్యతగా మారాలి. అప్పుడే దాన్ని ఆనందించగల్గుతాం. దాన్ని బరువుగా భావించి ఎవరి కోసమో లేస్తున్నాం అనుకుంటే దాని ఫలితం, ఆనందం రెండూ తక్కువైపోతాయి. మార థాన్ పరుగు పందెంలో పాల్గొనే వారిలో 90 శాతం పైగా తెల్లవారు జామున లేచి, సాధన చేసి పతకాలు సాధించిన వారే. స్వశక్తితో జీవితంలో ఉన్నత స్థానాలు అధిరోహించిన మేధావులు, రాజకీయ వేత్తలు, కళాకారులు, క్రీడాకారులు, వ్యాపారవేత్తలు, అధికశాతం తెల్లవారు జామున లేచి సాధన చేసిన వారే. తెల్లవారు జామున లేవడం తమ జీవిత ప్రాథమిక సూత్రంగా మలచుకున్నవారే. ఇదే విషయాన్ని సశాస్త్రీయంగా నిరూపించారు. తలలో కుడివైపున ఉన్న ఒకానొక గ్రంధి జాగృతమై ఉన్నప్పుడు విద్యాభ్యాస పాటవాన్ని పెంచుతుంది. నువ్వుల నూనె లేదా ఆవునెయ్యి లేదా దీపారాధనకు వాడే ఏ నూనెనైనా వాడి వెలిగించిన దీపం ముందు స్నానాంతరము బ్రహ్మ ముహూర్తమున కూర్చొని ఆ రోజు పనులు ప్రారంభించడం చాలా శుభకరం. ఇలా చేయడ ద్వారా దీపం నుండి వెలువడిన అనుకూల శక్తి ఆ ప్రదేశం చుట్టూతా వ్యాపింపబడి మానసిక బలసమర్థాలను, బుద్ధిబలాన్ని మెరుగుపరుచుతుంది. ఈ కారణంగానే ప్రాచీన మేధావులు మరియు ప్రస్తుతపు పరిశోధకులు విధ్యను ఆర్జించాలని కుతుహలమున్నవారిని బ్రహ్మ ముహూర్తమున మేల్కొనమని చెప్పడం జరిగింది.ఆయుర్వేద శాస్త్రం ప్రకారం అపాన వాయువు (కాలకృత్యాల నిర్వహణలో తోడ్పడే వాయువు) సూర్యోదయం ముందు మరింత ప్రభావవంతంగా పని చేస్తుంది. వ్యర్థ పదార్థాలను శరీరాన్నుంచి వదిలించి వేస్తుంది. అలాగే తెల్లవారు జామున శరీరంలోకి ప్రాణవాయువు కూడా ఎక్కువ తీసుకోగలం. సాధారణంగా తెల్లవారు జామున మాత్రమే రెండు నాసికా రంధ్రాల నుంచీ వంద శాతం గాలి పీల్చగలం. మిగతా సమయాల్లో ఒకటి 50 శాతం, ఒకటి 100 శాతం పని చేస్తాయి

సేకరణ-కూర్పు : డా. పుసులూరి సర్వేశ్వర ఫణిశర్మ,
**చైర్మన్, అఖిల భారతీయ జ్యోతిష సంస్థ,**
**రాజమండ్రి చాప్టర్ వ్యవస్థాపక అధ్యక్షులు : బాలా త్రిపురసుందరి జ్యోతిష వేదిక్‌ట్రస్ట్, ధవళేశ్వరం.**

# యువత చెడు వ్యాసనాలకు బానిస అవ్వరాదు

## - వల్లభనేని చందు



నాయకులు పూరేటి వెంకటేశ్వరరావు, త్రిపుర పెంట వీడు గ్రామ అధ్యక్షుడు దుద్దుకూరు సతీష్, టోర్నీ నిర్వాహకులు కాంతారావు, కిరణ్, రామ్మూర్తి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం తోటపల్లి గ్రామానికి సమీపంలో ఉన్న అయ్యవారిపేట గ్రామంలో మండల స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభించబడింది. మొదటి మ్యాచ్‌ను టాస్ వేసి గుండాల కాలనీ, సీతాపురం జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని, పూజ చేసి వల్లభనేని చందు ప్రారంభించారు. క్రీడాకారులను ఉద్దేశించి చందు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల బారిన పడకుండా బాగా చదువుకొని క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన ప్రత్యేకమైన స్పోర్ట్స్ పాలసీని క్రీడాకారులకు వివరించారు.

ఏజెన్సీలో క్రీడల్లో రాణించే వారికి ప్రభుత్వం తరపున ప్రోత్సాహకాలు అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. టోర్నీ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ టోర్నీ 10 రోజులపాటు జరుగుతుందని టోర్నీలో విజయం సాధించిన మొదటి జట్టుకు 30 వేల రూపాయల నగదు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మరియు రన్నర్ జట్టుకు 15 వేల రూపాయల నగదు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్

# అంగన్వాడి కార్యకర్తలకు పోషణ భీ పధ య్ భీపై శిక్షణ



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** అంగన్వాడి కార్యకర్తలకు పోషణ బి పదయ్ భీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాజవొమ్మంగి ఐసిడిఎస్ పరిధిలోని సూపర్వైజర్లుఈసీసీఈ , గ్రోత్ మానిటరింగ్,ఆధార్ శిలానవచేతన అనే వాటిపై అంగన్వాడలకు అవగాహన కల్పించారు.నవచేతన అనేది 6 నెలలు నుంచి 3 సంవత్సరం లోపు పిల్లల తల్లిదండ్రులుకు ఎడ్యుకేషన్ పై అవగాహనా కల్పించడం, ఆధార్ శిల అనేది 3 సంవత్సరం నుంచి 6 సంవత్సరం లోపు పిల్లలుకు బోధించేఎడ్యుకేషన్ గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్స్ పి అరుణలత, ఎన్.నాగ జయలక్ష్మి, బి అమ్మిరాజు, ఎస్ అమ్మాజీ, 101 మంది అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## సామర్లకోటలో మార్చి 23న రాష్ట్రస్థాయి ఎడ్ల పోరుగు పోటీలు

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోటలో మార్చి 23న శ్రీకుమార రామ భీమేశ్వర రాష్ట్రస్థాయి ఎడ్ల పోరుగు పోటీలు నిర్వహించనున్నట్లు కమిటీ నేతలు బిక్కిన రంగ,వల్లూరి దొరబాబు తెలిపారు. సామర్లకోట మండలం ఉండూరు గేటు వద్ద ఎన్ ఎఫ్‌సిఎల్ రహదారిలో వల్లూరి సత్యేంద్ర కుమార్ మెమోరియల్ రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పోటీ నిర్వహించ నున్నట్లు తెలిపారు.పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కూడా చైర్మన్ తుమ్మల బాబు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తామన్నారు.

## శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి వార్షికోత్సవాలు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** లింగంపర్తి గ్రామంలో నెల కొని ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆల యంలో వార్షికోత్స వాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆలయ అర్చకులు వంకాయలపాటి సాయి, చిట్టి బాబుల ఆధ్వర్యంలో శ్రీ వాసవి అమ్మవారిని ప్రత్యేక అలం కరణ చేసి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అలాగే స్థానికంగా ఉన్న శ్రీ వాసవి మహిళా మండలి సభ్యులు, లలితా మహిళా మండలి సభ్యులు సంయుక్తంగాలలితా సహస్ర నామం, విష్ణు సహస్రనామం తదితర భగవత్ పారాయణం చేశారు. ఈ కార్యక్రమానికి తాళ్లూరి గొల్లాజి రావు, ఊర నానాజీ దంపతులు గ్రామంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో కొలిచారు.

## ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పనులపై టెక్నికల్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై టెక్నికల్ అసిస్టెంట్ లకు ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, స్థానిక ఎంపీడీవో యాదగిరేశ్వరరావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫారం ఫండ్స్, సోప్ ఫిట్స్, 100 రోజులు పని దినాలపై చర్చించారు. ఈనెల 22నప్రపంచ జల దినోత్సవం సందర్భ ముగా ఉపాధిహామీ ద్వారా జరుగుతున్న ఫారం పాండ్స్ ప్రారంభోత్సవం జరుగుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు అందరూ హాజరు కావాలని ఎంపీడీవో కోరారు. ఎంపీడీఓ ,ఏపీఓ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందనిమీ మీ ప్రాంతంలో ఏ సమయంలో ఏ పంచాయతీలో కార్యక్రమము జరుగుతుందో సమాచారం తీసుకుని కూటమీ నాయకులు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

## శ్రీ వాసవీ మహాత్మాగాంధీ సేవాసమితి ఆధ్వర్యంలో

# ఉచిత మెగా మెడికల్ క్యాంప్








**రావులపాలెం, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ వాసవీ ఆర్యవైశ్య సంఘ భవనం నందు మండపేట నారాయణరెడ్డి పి.వి.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందంతో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ వాసవీ మహాత్మాగాంధీ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సేవాశిబిరమును రావులపాలెం గ్రామ ఉపసర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి ప్రారంబించారు. అనంతరం వాసవీమాత, సాయినాధుని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, సత్యసాయి సేవాసమితి చేస్తున్న సేవలను కొనియాడినారు. ఈ సేవా శిబిరంలో డా. ప్రసాద్ (ఎం.డి. జనరల్), డా. నిఖిల్ కుమార్ (ఎం.ఎస్.), డా. మాధురి (ఎంబిబిఎస్, డిజివో), పిఆర్వో లు చిట్టిబాబు, రఘు, పదిహేను మంది నర్సింగ్ స్టాఫ్ పాల్గొని 190 మందికి ఉచిత వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరములో వచ్చిన అందరికీ ఉచితముగా బీపీ పరీక్షలు, షుగర్ పరీక్షలు నిర్వహించి, 86 మందికి ఈసీజీ పరీక్షలు, 54 మందికి 2డి ఎకో టెస్టులు నిర్వహించి మందులు ఇచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. అంతేగాకుండ 14 మందికి ఉచిత యాంజియోగ్రామ్ టెస్ట్ నిమిత్తం విజయవాడ పి.వి.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు తీసుకెళ్లినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ వాసవీ మహాత్మాగాంధీ సేవా సమితి అధ్యక్షులు మోటమర్రి సూరిబాబు, కార్యదర్శి కంకటాల హరినాథ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మన్యం పర్వత వర్ధనరావు, కార్యదర్శి మండవల్లి నగేష్, ఉపాధ్యక్షులు సమయమంతుల చినబాబు, కంకటాల నాని, కోశాధికారి మండవల్లి చిట్టిబాబు, మన్యం భాను, సమయమంతుల హనుమంతరావు, కొర్లేపర నరసింహమూర్తి, వెత్సా కృష్ణ, యలమర్తి శ్రీనివాస్, బోడా బాబు, మానేపల్లి శ్రీనివాస్, పులవర్తి గోపాలకృష్ణమూర్తి నాన్నా, మన్యం నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొని సేవలు అందించారు.

## నీలాద్రి రావు పేట శివాలయానికి ధూప దీప నైవేద్యం పథకం ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**–ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు**

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను ఆలయ శాసవస్త్రంతో ఘనంగా సత్కరించిన గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం కమిటీ సభ్యులు అర్చకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీలాద్రి రావు పేటలో వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామివారి దేవస్థానం కు ధూప దీప నైవేద్యం పథకంలోకి ఈ ఆలయాన్ని చేర్చేందుకు విశేష కృషి చేసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామని ప్రతినెల 10,000 ఈ స్కీమ్‌లో ఆలయానికి నిధులు ఏర్పాటు చేయడం జరుగుతుందని దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి జీవో రావడంతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి అభినందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లైన్ డాక్టర్ నక్క సత్యనారాయణ, మాజీ ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు బొడ్డు సత్తిరాజు, ఆలయ అర్చకులు చంద్రమౌళి రాజీవ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా విజ్ఞాన అధ్యయన విహార యాత్ర




**అమలాపురం, మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల విద్యా విజ్ఞాన అధ్యయన విహార యాత్ర బస్సులను స్థానిక కలెక్టరేట్ నందు శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి బి.ఎల్.ఎన్.రాజకుమారి జెండా ఊపి విజ్ఞాన యాత్రను ప్రారంభించారు.

ఈ విహారయాత్ర ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు 131 మంది 8, 9 తరగతుల విద్యార్థులు, 20 మంది ఉపాధ్యాయులతో బయలు దేరిందన్నారు.విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించేందుకుఈ విజ్ఞాన అధ్యయన యాత్రను రూపొందించారన్నారు. ఈ యాత్రలో భాగంగా విద్యార్థులు తిరుపతిలోని ఐఐటీ తిరుపతి, రీజినల్ సైన్స్ సెంటర్, తిరుపతి జూలాజికల్ గార్డెన్, చంద్రగిరి కోట వంటి ప్రముఖ విద్యా, శాస్త్ర, సాంస్కృతిక ప్రదేశాలను సందర్శించనున్నారన్నారు. అనంతరం జిల్లాలోని కోరింగ అభయారణ్యాన్ని పరిశీలించనున్నారన్నారు.

ఈ విజ్ఞాన యాత్ర విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన, ప్రకృతి పరిరక్షణ ప్రాముఖ్యతను టెక్నాలజీ అభివృద్ధి వంటి అంశాలపై సంపూర్ణమైన అవగాహన పెంపొందించేలా రూపొందించబడిందన్నారు. ఈనెల 21న ప్రారంభమైన ఈ యాత్ర, ఈనెల 23న విజయవంతంగా కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో డీఈవో షేక్ సలీం భాష, ఉప విద్యాశాఖ అధికారులు జి.సూర్య ప్రకాశం, సుబ్రహ్మణ్యం, ఎంఈఓలు, జిల్లా సైన్స్ అధికారి జి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు సదుపాయాలు కల్పించండి

**– జిల్లా కలెక్టర్‌ని కోరిన జాతీయ వెటరన్ అథ్లెట్ యాతం నాగబాబు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలిని ప్రస్తుత జాతీయ వెటరన్ అథ్లెట్, కాకినాడ వైద్య ఆరోగ్యశాఖ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఉద్యోగి యాతం నాగబాబు శుక్రవారం కలిసారు. క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం క్రీడాకారులకు కల్పించే సదుపాయములు కల్పించవలసినదిగా కోరారు.

## ఎపిఎన్జీవో కాకినాడ జిల్లా అసోసియేషన్ వారిచే కమిషనర్‌కు జ్ఞాపిక అందజేత



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఏపీఎన్‌జిఓ విభాగము వారు శుక్రవారం కమీషనర్ భావనని మర్యాదపూర్వకంగా కలిసారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని సంఘ మహిళా సభ్యుల విభాగము కమీషనర్‌కు జ్ఞాపికను అందించి సత్కరించారు. తు.గో. జిల్లా అధ్యక్షులు జి.రామమోహన్‌రావు, కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, కోశాధికారి పద్మమీనాక్షి, మహిళా ఛైర్పర్సన్ సుజాత, కన్వీనర్ దేవి, టౌన్ యూనిట్ అధ్యక్షుడు జాన్ పాల్, మున్సిపల్ మహిళా సిబ్బంది భాగ్యవతి, ధరణి పాల్గొన్నారు.

## నియామక పత్రాలు అందజేసిన కమీషనర్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరపాలక సంస్థ కమీషనర్ భావన వారి ఛాంబర్‌లో కారుణ్య ప్రాతిపదికన నియమితులైన అయిన కుమారి అల్విదకు శుక్రవారం జూనియర్ అసిస్టెంట్‌గా నియామక ఉత్తర్వులను అందచేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైనవారు అత్యంత నిజాయితీగా, చిత్తశుద్ధితో కార్పొరేషన్‌లో సేవలందించాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ నగరపాలక సమస్త మేనేజర్ కర్రి సత్యనారాయణ పాల్గొన్నారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుడు అరెస్టు




**అమలాపురం, మేజర్ న్యూస్ :** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, అమలాపురం ఎస్.కే.డి.వి. ప్రసాద్ ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సై పి.బాలాజీ తన బృందంతో మండలములో ఎక్సైజ్ నేరములకై దాడులు నిర్వహించగా బండారులంక గ్రామంలో దొమ్మేటి రామకృష్ణ అనే వ్యక్తి పరిమితికి మించి మద్యం సీసాలు కలిగి ఉండుటవలన అరెస్టు చేసి సదరు మద్యం సీసాలను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేయడం జరిగినది అని అమలాపురం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వి.టి.వి.వి.సత్యనారాయణ తెలిపారు.

# ఎస్సి, బిసి, ఈబిసి, మైనార్టీ యూనిట్స్ ఏర్పాటులో బ్యాంకులు చొరవచూపాలి

- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమైన సిసిఆర్సి కౌలు రైతులకు రుణాలు మంజూరు
- బ్యాంకుల పనితీరుపై ఎస్ఎల్బిసి నివేదిక పంపండి
- కలక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ :** బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించి నప్పుడు ప్రతి మూడు నెలలకు ఒకసారి డిసీసీ సమావేశాల నిర్వహణ వ్యవస్థ వల్ల ప్రయోజనం ఏమిటని.. ? జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి బ్యాంకుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.స్థానిక కలక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం బ్యాంకర్ల తో 2024-25 సంవత్సర నాల్గోవ త్రైమాసిక జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం కు కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వెనుక బడిన తరగతుల, ఇతర వెనుకబడినతరగతుల కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, ఎస్సి కార్పొరేషన్ , మైనారిటీ కార్పొరేషన్ పరిధిలో ఈ ఏడాదికి ఇచ్చిన యూనిట్స్ గ్రౌండింగ్ దరఖాస్తుల స్వీకరణ మార్చి 22 నాటికి పూర్తి చేసి, ఏప్రియల్ 7 స్క్రూటినీ ఋణ మంజూరు పూర్తి, జ్యోతిరావు పూలే జయంతి 11 నాటికి గ్రౌండింగ్ పూర్తి చెయ్యాలని పేర్కొన్నారు. వెనుకబడిన తరగతుల కేటగిరి కింద ,ఎస్సి,మైనార్టీ యూనిట్స్ గ్రౌండింగ్ కి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు బ్యాంకర్లకు లక్ష్యాలను ఇవ్వండం జరిగిందన్నారు. బ్యాంకులకు వొచ్చిన దరఖాస్తులను , వెంటనే స్క్రూటినీ చేసి, యూనిట్స్ స్థాపన దిశగా బ్యాంకర్ల తరపున అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు రుణాలు విషయములో ఖచ్చితమైన తీరు కలిగి ఉందని, ఆయా వర్గాలకు ఋణాలు మంజూరులో బ్యాంకర్లు ఉచిత రీతిన స్పందించి ఋణాలు ఇవ్వాలని కోరారు. ఫలితాలు సాధించనప్పుడు ప్రతి మూడు నెలలకు ఒకసారి బ్యాంకర్ల సమావేశం నిర్వహించి ఏమిటి ప్రయోజనం అన్నారు. బ్యాంకుల పనితీరుపై రాష్ట్రా స్థాయి బ్యాంకర్ల కమిటి కి నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్యాంకు ఆఫ్ ఇండియా తరపున హాజరైన సీనియర్ అధికారి లక్ష్మణ రావు వివరాలు తెలియదు అన్న వివరణ, ఇండియన్ బ్యాంకు ప్రతినిధి సంబంధం లేకుండా వివరణ ఇవ్వడం వారి పనితీరుకు నిదర్శనం అన్నారు. బ్యాంకర్ల పనితీరు, ఆర్బిఐ ప్రతినిధి గూగుల్ మీట్ ద్వారా హజరు కావడం మినిట్స్‌లో నమోదు చెయ్యాలని ఎల్ డి ఎమ్ ను ఆదేశించారు. బీసీ కార్పొరేషన్ ఎబిసిడి గ్రూపులకి 1229 యూనిట్స్ , జనరిక్ మెడికల్ షాప్స్ 24 యూనిట్స్, బాంబూ బాస్కెట్, పొట్టేరీ 121 యూనిట్స్, కాపు కార్పొరేషన్ ద్వారా 749 యూనిట్స్ , కాపు కార్పొరేషన్ ద్వారా ఎమ్ ఎస్ ఎమ్ ఈ కి చెందిన 8 యూనిట్స్, ఈ డబ్ల్యు సి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు 173 యూనిట్స్, జనరిక్ మెడిసిన్స్ 30 యూనిట్స్, షెడ్యూల్ కాస్ట్ సహకార సొసైటి ద్వారా 699 యూనిట్స్, మైనారిటీ కార్పొరేషన్ 12 యూనిట్స్ ఏర్పాటు చెయ్యాలని పేర్కొన్నారు. బ్యాంకులు చొరవ తీసుకుని, సరళీకృత విధానంలో యూనిట్స్ ఏర్పాటుకు సహకరించాలన్నారు. ఎమ్మెల్సి ఎన్నికల కోడ్ వలన రెండో విడత లో యూనిట్స్ ఏర్పాటుకు అనుమతులు ప్రక్రియ చేపట్టినట్లు, సమయాన్ని పరిగణన లోనికి తీసుకొని ఋణాలు మంజూరు చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకులు స్వయం సహాయక సంఘాల ఋణాలు వల్ల ఆర్ధిక బలోపేతం అవుతున్నట్లు విధితమే అన్నారు. ఇదే పనితీరు పునరావృతం అయితే మెరుగైన పనితీరు చూపే బ్యాంకులకు, ప్రభుత్వ రంగం బ్యాంకులకు ఆయా ఋణలను, గృహ సంబంధ రుణాలను డైవర్ట్ చెయ్యడానికి చర్యలు తీసుకుంటామని తెలియ చేశారు. డిసెంబర్ 2024 నాటికి పూర్తి అయిన వార్షిక ప్రణాళిక ప్రకారం 3 వ క్వార్టర్ నాటికి కౌలు రైతుల సీసీఆర్సి 15469 కి ఋణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుత ఆర్ధిక సంవత్సరంలో రూ .320 కోట్ల రుణాలకు గాను, కేవలం రూ. 148 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. పశు కిసాన్ యూనిట్స్ గ్రౌండింగ్ పై పశు సంవర్ధక ఫీల్డ్ స్టాఫ్ క్షేత్ర స్థాయిలో బ్యాంకులకు వెళ్ళి బ్యాంకు వారి నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. పశు కిసాన్ కార్డుల కోసం 12,871 దరఖాస్తు లకి గాను 6695 దరఖాస్తులు స్వీకరించగా 1116 కు మాత్రమే బ్యాంకుల నుంచి మంజూరు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. 5060 పెండింగ్ ఉండడం పై బ్యాంకుల వారి ప్రోగ్రెస్ పై వివరణ కోరారు. ఈ సమావేశంలో డిసిసి కన్వీనర్ - డి జి ఎమ్ ఏ.విశ్వేశ్వర రావు, నాబార్డు ఏజీఎమ్ వై ఎస్ నాయుడు, జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి, ఎల్ డి ఎమ్ డివి ప్రసాద్ , ఇతర జిల్లా అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరించండి




**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న చెల్లింపులు క్లియర్ చేయాలని కోరుతూ వివిధ కాంట్రాక్టర్ల అసోసియేషన్లు శుక్రవారం ముఖ్యమంత్రి కోరారు.ఈ విషయమై వారు విలేకరులతో మాట్లాడుతూ "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" అనే క్లీనర్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా 21-03-2025న సామూహిక శుభ్రపరిచే డ్రైవు కాకినాడలో నిర్వహించడంద్వారా పరిశుభ్రత గురించి ప్రజలలో అవగాహన పెంచుతూనే, మా కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను, ఆర్థిక ఇబ్బందులను సీఎం కి విన్నవించుకుంటున్నామన్నారు. ఆరు సంవత్సరాలుగా మా బిల్లుల చెల్లింపుల్లో జాప్యం కారణంగా మా కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారని, చెక్కులు బౌన్స్ కావడం మరియు కుటుంబాలను పోషించుకోవడంలో ఇబ్బందులు తలెత్తాయన్నారు. మార్చి, 2025 నాటికి మా బకాయి బిల్లులకు అవసరమైన చెల్లింపులు అందకపోతే, మేము టెండర్లు వేయడం మరియు పనులను చేయలేని స్థితిలో ఉన్నామన్నారు. పెండింగ్ బిల్లులను సకాలంలో చెల్లించడానికి వీలుగా సిఎఫ్ఎంఎస్ మరియు నిధి పోర్టల్‌లోని సాంకేతిక అడ్డంకులను పరిష్కరించడం వంటి తగు చర్యలు తీసుకోవాలని, బకాయిలు క్లియరెన్సుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఆర్&బి విభాగంలో రూ.1350 కోట్లు, పంచాయితీ రాజ్ విభాగంలో రూ.800 కోట్లు సిఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేయబడ్డాయని, క్లియరెన్స్ కోసం వేచి వున్నాయన్నారు. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, ఎపిటిడ్కో, ఎపిఐఐసి వంటి విభాగాలు, ఇతర రంగాలలో పెండింగ్ చెల్లింపులు రూ.5,000 కోట్లు క్లియరెన్స్ కోసం వేచి వున్నాయన్నారు. బడ్జెట్ కేటాయింపులు పెండింగ్‌లో ఉన్న బిల్లులు రూ.1,800-2,000 కోట్లు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాంట్రాక్టర్ల సమస్యలను అర్థం చేసుకుని పెండింగ్ బకాయిలు చెల్లించవలసిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి కాంట్రాక్టర్లు, మున్సిపల్ కాంట్రాక్టర్లు, బిఎఐ, ఎస్ఎబిసిఎ అసోసియేషన్లు పాల్గొన్నారు.

# సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని పేరవరం నీటి సంఘం ఆయకట్టు పరిధిలోగల వరి పంట పొలాలకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు నీటి సంఘం అధ్యక్షులు జుజ్జవరపు శ్రీహరి అన్నారు.

ఆయన శుక్రవారం రైతులకు సాగినీటి ఇబ్బందులు తరత్తకుండా పంట కాలువలలో ఉన్న గుర్రపు డెక్క, తూడును జెసిపి సాయంతో తొలగించే కార్యక్రమం చేపట్టారు. దీంతో రైతులు కష్టాలు తీరాయి హర్షం వ్యక్తం చేశారు.

# జాతీయ రహదారి బాధితులకు నష్టపరిహారం

- సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** నేషనల్ హైవే 516 ఇ రోడ్డుకు ఇరువైపులా ఉన్న కట్టడాలు కోల్పోయిన బాధితులకు అవార్డులు ఎంపిక చేసి, వారికి నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ మాట్లాడుతూ నేషనల్ హైవే 516ఇ రోడ్డు విస్తరణలో భాగంగా జరిగిన భూ సేకరణలో ప్రభుత్వ భూముల్లోని కట్టడాలకు భూమి రాసి పోర్టల్ లో పేమెంట్ ప్రాసెస్ చేయడానికి రాజవొమ్మంగి, రంపచోడవరం మండలాలకు సంబంధించిన తహశీల్దార్లు కు పంపిన జాబితాలో ఉన్నవారు ఈ నెల 22వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి 1గంట వరకు రాజవొమ్మంగి మండలానికి సంబంధించినవారు అదేవిధంగా రంపచోడవరం మండలానికి సంబంధించినవారు మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఆయా జాబితాలో ఉన్న వారందరూ బ్యాంక్ ఎకౌంట్ కు సంబంధించిన పాసు పుస్తకాలు తప్పనిసరిగా తీసుకురావాలని సబ్ కలెక్టర్ తెలిపారు. నేషనల్ హైవే రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయిన బాధితులకు నష్టం లేకుండా నిబంధనలు ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని సబ్ కలెక్టర్ కల్పశ్రీ తెలిపారు.

# శబరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మన్యం కవి నూనె రమేష్‌కు ఘన సత్కారం



**చింతూరు, మేజర్ న్యూస్:** చింతూరు శబరి ప్రెస్ క్లబ్ ఆవరణంలో శుక్రవారం ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా మన్యం ప్రాంత గౌరవాన్ని నిలబెట్టిన కవి నూనె రమేష్‌ను శబరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనేక జాతీయ అవార్డులను సొంతం చేసుకుని, తన కవిత్వం ద్వారా ఈ ప్రాంత విశిష్టతను ప్రపంచానికి తెలియజేసిన నూనె రమేష్‌ను సత్కరించడం పట్ల ప్రెస్ క్లబ్ సభ్యులు గర్వంగా భావించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శబరి ప్రెస్ క్లబ్ సెక్రటరీ సత్యప్రసాద్, సీనియర్ పాత్రికేయులు ఇబ్రహీం, డిఆర్ఓ మల్లయ్య, యుటిఎఫ్ నాయకులు, విద్యాబోధకులు తుర్రం సత్తిబాబు పాల్గొన్నారు. నూనె రమేష్‌కు శాలువా కప్పి, మిఠాయిలు అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో శబరి ప్రెస్ క్లబ్ సెక్రటరీ సత్యప్రసాద్ మాట్లాడుతూ, "మన్యం ప్రాంత ప్రజల బాధలను, ఆర్థిక అసమానతలను తన కవిత్వం ద్వారా బాహ్య ప్రపంచానికి తెలియజేసిన నూనె రమేష్ ఈ ప్రాంత విశిష్టతను ఉన్నత శిఖరాలకు చేర్చారు. మన శబరి ప్రెస్ క్లబ్‌కు ఆయన వంటి వ్యక్తి తోటి పాత్రికేయుడిగా ఉండటం గొప్ప అదృష్టంగా భావిస్తూ ఇంకా మరెన్నో అవార్డులు ఆయనకు వరించాలని, ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలియజేశారు. నూనె రమేష్ తన ప్రసంగంలో, "నాది ఈ మట్టిని ప్రేమించే మనసు. మట్టిని చీల్చి తన శ్రమను నీటి చుక్కలుగా మార్చి పంటలు పండించే మన్యం ప్రజల కష్టాలను నా కవిత రూపంలో వ్యక్తపరచడం నా ధర్మం. నా కవిత్వం మన ప్రాంత గొప్పతనాన్ని చూపడమే లక్ష్యంగా ఉంటుంది" అని అన్నారు.ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు ఇబ్రహీం మాట్లాడుతూ నూనె రమేష్ కవిత్వం మరెన్నో ఉన్నత స్థాయిలను చేరాలని, తన కవితా ప్రయాణం నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు.